




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 18TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 258 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 18 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 258 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

### ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం

హైదరాబాద్,డిసెంబర్ 17 శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు.



## అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

- ఫిరాయింపు ఎమ్మెల్యల తీర్పుపై కెటిఆర్
- రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు

హైదరాబాద్,డిసెంబర్ 17 అక్షరం న్యూస్)

ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి

➤ మిగతా 2వ పేజిలో..

# ముగిసిన పంచాయతీ సమరం

- మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి
- మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం
- బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి



హైదరాబాద్,డిసెంబర్ 17అక్షరం న్యూస్)

తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ,డిసెంబర్17(అక్షరం న్యూస్) భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేష నల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమం లో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర

➤ మిగతా 2వ పేజిలో..

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

- ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు
- తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు



హైదరాబాద్,డిసెంబర్ 17 ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారా లు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలే మని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల

➤ మిగతా 2వ పేజిలో..

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

- సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది
- ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ,డిసెంబర్ 17అక్షరం న్యూస్)

ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే

➤ మిగతా 2వ పేజిలో..

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం..

### పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ



హైదరాబాద్,డిసెంబర్ 17 అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్స్టలెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన

➤ మిగతా 2వ పేజిలో..

## ఆధార్ డేటా సురక్షితం

న్యూఢిల్లీ,డిసెంబర్ 17 అక్షరం న్యూస్) భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్ కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటేకేషన్ లావాదేవీలు

➤ మిగతా 2వ పేజిలో..

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

➢ మొదటి పేజీ తరువాయి

తెలిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిరచిన యాంటీ-డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు. ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

## ఐ ఎల్ పి ఏ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కోర్టు జడ్జిలను ఆహ్వానించిన కన్వీనర్ గోపికృష్ణ









భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 17 /అక్షరం లీగల్ న్యూస్ -:: ఈనెల 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగూడెం క్లబ్బులో జరగబోయే ఇండియన్ లాయర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కన్వీనర్ గోపికృష్ణ బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ జడ్జి కర్ణాటి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వనం వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు లను శనివారం జరగబోయే సమావేశానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సుంకర భానుప్రియ , పట్టుపల్లి నిరంజన్ రావు,అంబటి రమేష్, ఎండి సాధిక్ పాషా ,ఎర్రపాటి కృష్ణ , వి .హరి, ఎర్ర కామేష్, మారపాక రమేష్, విజయ్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## సింగరేణికి అన్యాయం చేయాలని చూస్తే సహించబోం..




వీ కే

- **అదాని, మెగా, ఏఎంఆర్, కంపెనీలకు ఇస్తే అడుగుపెట్టనివ్వం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ అధ్యక్ష, కార్యదర్శులు, వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజకుమార్.**
- **శేషగిరిభవన్ లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ప్రెస్ మీట్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ –



ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణి బొగ్గు పరిశ్రమకు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని, సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించు కుంటామని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి సింగరేణి గుర్తింపు సంఘం నేతలు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్,తెలిపారు. బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్ మాట్లాడుతూ మణుగూరు, పీకే ఓపెన్ కాస్ట్ డిప్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టుల సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమకే అవకాశం ఇవ్వాలని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపుకు సంబంధించి సింగరేణి పరిశ్రమకు మాత్రమే అవకాశం ఇచ్చి తీరాలని, లేదంటే అడ్డుకుంటామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ కాకుండా అదని మెగా కృష్ణారెడ్డి,ఏఎంఆర్ లాంటి ప్రైవేటు కంపెనీలకు బొగ్గు బ్లాక్లను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపులను అప్పగిస్తే ఆ సంస్థలను అడుగుపెట్టనివ్వమని సీతారామయ్య, రాజకుమార్,తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమ తరహాలు సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణికి అప్పగించకపోతే యావత్తు సింగరేణి పరిశ్రమకే నష్టం జరిగే పరిస్థితి తలెత్తుతుందన్నారు. కంపెనీ మనుగడే ప్రశ్నార్థకమే పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. అలాగే డీఎంఎఫ్, సింగరేణి సిఎస్ఆర్ నిధు లు స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు.సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడం కోసం, బొగ్గు బ్లాక్లను సాధించుకోవడం కోసం పరిరక్షణ సమితి పేరిట అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా, కార్మికసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. బొగ్గు పరిశ్రమను కాపాడుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు మల్లికార్జునరావు, రాంగోపాల్, రమణమూర్తి,ఎఐటియుసినాయకులు వీరస్వామి,క్రిస్టోఫర్,ఎర్రగని కృష్ణయ్యా, సందబోయన శ్రీనివాస్, హుమాయూన్, రాములు, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నరేష్,చంద్రయ్యా పాల్గొన్నారు.

## కొత్తగూడెం శేషగిరిభవన్ లో సింగరేణి పరిరక్షణకై జాతీయ సంఘాల అఖిలపక్ష సమావేశం..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ –

బుధవారం శేషగిరి భవన్ లో జాతీయ సంఘాల అఖిలపక్షం అత్యవసర సమావేశం నిర్వహించి సింగరేణి పరిరక్షణకై భవిష్యత్తు కార్యాచరణకై మాట్లాడుకున్నారు, అన్ని ప్రజా,కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను,కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు తప్పవని తెలిపారు, మణుగూరు లోని పికే ఓసి డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాకును ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే బొగ్గును బంద్ చేపిస్తాం స్పష్టం చేశారు,దాన్ని సింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలి డిమాండ్ చేశారు,ప్రైవేటు బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డుకుంటాం తెలిపారు, యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటాం అని అఖిలపక్షం నాయకులు తెలిపారు,కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా క్రిషా రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన జెన్ కో,సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు ప్రయత్నం చేస్తే సహించబోం అన్ని జాతీయ సంఘాల నాయకులు స్పష్టం చేశారు,సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే మణుగూరు మతియు సింగరేణి మనుగడ కుంటుపడుతుందని, కార్మికులు,అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని అన్నారు,

సింగరేణికి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని కోరారు,అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాలను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుంది అని అన్నారు,సింగరేణి పరిరక్షణకై అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా,కార్మిక సంఘాలను కలుపుకొని సకలజనుల సమ్మెకు పిలుపునిస్తాం సింగరేణి జాతీయ సంఘాల అఖిలపక్షం నాయకులు తెలిపారు,



డిసెంబర్ 19న గోదావరిఖని భాస్కర్ భవన్ లో అన్ని రాజకీయ, ప్రజా, జాతీయ,కార్మికసంఘాలతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం,ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్,వంగ వెంకట్, రాంగోపాల్, రమణమూర్తి, వీరస్వామి, లక్ష్మీనారాయణ, సందబోయిన శ్రీనివాస్, బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు,నితిన్ కుమార్ ఐ ఎన్ టీ యు సి నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, పితంబరం, శ్రీనివాస్, చిన్ని, టి బి జి కే ఎస్ నాయకులు కాపుకృష్ణ, కుసాన వీరభద్రం, నాగెల్లి వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీను, వశికర్ల కిరణ్, సి ఐ టి యు నాయకులు,మంద నర్సింహారావు, రాజారావు, సురం ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు .

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

➢ మొదటి పేజీ తరువాయి

19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

## ముగిసిన పంచాయతీ సమరం

➢ మొదటి పేజీ తరువాయి

ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

## ఆధార్ డేటా సురక్షితం

➢ మొదటి పేజీ తరువాయి

జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

➢ మొదటి పేజీ తరువాయి

ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

➢ మొదటి పేజీ తరువాయి

విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్స్టలెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్స్టలెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷-లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్స్టలెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# పి.సి.పి.ఎన్‌డీటీ చట్టం పకడ్బందీ అమలు

- లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను అరికట్టేందుకు పి.సి.పి.ఎన్‌డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం పి.సి.పి.ఎన్‌డీటీ (%ూతీవ-జశీఅషెవజ్ఱశీఅ ఱ ూతీవ-చీఝుశ్రీ ఱఋఱుస్త్రఅశీర్‌అఎ ుఎవుష్ట్రఅఅనబవం%) అడ్వైజరీ కమిటీ సమావేశం డా. వాణిశ్రీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ పొందినట్లు తెలిపారు. ప్రతి నెలా 8 నుంచి 10 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు క్రమం తప్పకుండా తనిఖీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నెలలో కూడా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం%-%1994 (పి.సి.పి.ఎన్‌డీటీ) ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అని చెప్పడం నేరమని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణకు పాల్పడిన వారు లేదా చేయమని అడిగిన వారిపై మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణులకు నిర్వహించే స్కానింగ్ వివరాలను తప్పనిసరిగా ఫారం%-%ఎఫ్‌లో నమోదు చేసి, పూర్తి సమాచారం పొందుపరచాలని కమిటీ సభ్యులు సూచించారు. పి.సి.పి.ఎన్‌డీటీ చట్టాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందని డా. వాణిశ్రీ తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. బి. శ్రీరాములు, పిల్లల వైద్య నిపుణులు డా. రవీ, గైనకాలజిస్ట్ డా. శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. రాకేష్, రెడ్ క్రాస్ సోసైటీ అధ్యక్షులు శ్రీ కె. రాజగోపాల్, జిల్లా మాస్ మీడియా ఉప అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులకు ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ను బుధవారం సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయం ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కు సేవ చేస్తూ మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించాలని కోరారు. సన్మాన గ్రహీతలు పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,కావేటి మల్లీశ్వరి ఉప సర్పంచ్, బేగంపేట గ్రామ ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, రత్నాపూర్ వార్డ్ సభ్యులు బత్తుల రాజమణి రమేష్,పన్నూరు చేతి సుధాకర్,కుంట విజయ్ కుమార్కల్వల రఘుపతి, వైష్ణవి ,మోత్కురి స్వప్నల, మచ్చుపేట వార్డు సభ్యులు దుండే జ్యోతి రాణి రాజేందర్ లను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఉయ్యాల కుమారస్వామి, చారి, ఎన్ శ్రీనివాస్ రావు, గడం తిరుపతి యాదవ్, ఎలాంకి రామారావు, సత్రం సమ్మయ్య, మేకల మారుతి యాదవ్, ప్రేమ్ కుమార్,టి ప్రవీణ్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

## మోట్లపల్లి నూతన సర్పంచ్ "తులా" ను సన్మానించిన మంత్రి దుద్దిళ్ళ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్:

మండలంలోని మొట్లపల్లి సర్పంచిగా తుల మనోహర్ రావు ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మత్యులు శ్రీధర్ బాబును హైదరాబాదులోని మంత్రి నివాసంలో మనోహర్ రావు కలిశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మనోహర్ రావును శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు సర్పంచ్ మనోహర్రావు కూడా మంత్రి శ్రీధర్ బాబుకు బొకే అందించి శాలువతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు

## రామగుండం నగరపాలకంలో అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా జరిగేట్టు చూడండి.. అదనపు కమిషనర్ అరుణశ్రీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులపై నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం ఆమె సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మనుషులు , యంత్రాలు , వస్తువులు ముందుగానే అందుబాటులో ఉంచుకొని ప్రారంభించిన పని అంతరాయ%శీ% లేకుండా కాంట్రాక్టర్లు కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో అభివృద్ధి పని ప్రారంభించని , పూర్తి చేయని కాంట్రాక్టర్ లకు నోటీసులు జారీ చేసి తగిన కారణం లేకుండా జాప్యం జరిగినట్లు గుర్తిస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు. ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్. ఇ గురువీర , ఇ . ఇ . పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , డి , ఇ లు , ఎ . ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సంరక్షణ నిర్మాణాలు ఇంకుడు గుంతలు

# ప్రతి ఇంట్లో ఉండేలా అవగాహన కల్పించాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

జల సంచయ్-జల భాగీరథి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూగర్భ జలాల సంరక్షణా చర్యలు విజయవంతం చేయడంలో వార్డు అధికారులు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. జల సంచయ్-జల భాగీరథి కార్యక్రమం పై వార్డు అధికారులకు , సహాయకులకు అవగాహన కల్పించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణా నిర్మాణాలు, ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే నగర పాలక సంస్థ ద్వారా ప్రభుత్వ స్థలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించడానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. బోర్ వెల్స్ వద్ద నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని అన్నారు. మార్చి 31 , 2026 లోపు పది వేల ఇంకుడు గుంతలు మొదటగా నిర్మించిన నగర పాలక సంస్థకు రెండు కోట్ల రూపాయల ప్రోత్సాహక నిధులు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రామగుండం ఈ నిధిని దక్కించుకునేందుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి కొత్తగా నిర్మించిన ఇంకుడు గుంతల వివరాలు సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఎ ఇ జమీల్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ టి పి. సి. లో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి రామగుండం మండలం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్ టి పి సి, టి టి ఎస్. లోని

సాయి సామాజిక భవనం ప్రాంగణం లో పెన్షనర్ల దినోత్సవం బుధవారం నిర్వహించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా రామగుండం సబ్ ట్రెజరీ అధికారి (ఎస్ టి. ఓ), ఫరూఖ్ అబ్దుల్లా హాజరైనారు. సభ్యులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు నివేదించగా వాటి సత్వర పరిష్కారం కోసం ప్రయత్నిస్తానన్నారు. సభ్యులందరికీ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సకాలంలో జీవన పత్రం సమర్పించాలని సబ్ ట్రెజరీ కార్యాలయం సీనియర్ అకౌంటెంట్ ఫర్జానా కోరారు.సమావేశం లో అసోసియేషన్ కార్యదర్శి టి. శ్రీనివాస్, కోశాధికారి ఏ. వైకుంఠం, గౌరవాధ్యక్షులు ఎల్. రాజయ్య, అసోసియేషన్ ప్రతినిధులు పి. శంకరయ్య కె. మల్లయ్య, ఎన్. సరస్వతి, ఎం. శంకర్, పి. స్వరూప, కె. రాజయ్య, బి. వెంకటయ్య, దాదా సలాం, రిటైర్డు ఉద్యోగులు హాజరయ్యారు.

## ప్రశాంతంగా మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలంలో మూడవ విడత విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయి పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల్లో ఎన్నికలు జరుగాయి మూడో విడతలో ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలలో 91 సర్పంచ్ స్థానాలకు గాను ఆరు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి మిగిలిన 85 సర్పంచ్ స్థానాలకు బుధవారం రోజున ఎన్నికలు కొనసాగాయి 852 వార్డు స్థానాలకు గాను 216 స్థానాలు ఏకగ్రీవం కాగా 636 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగాయి తుది విడత నాలుగు మండలాల్లో ఒక లక్ష 44 వేల 563 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు పోలింగ్ సక్రమంగా జరిగేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి పరిశీలించారు పోలీస్ అధికారులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జోన్ పరిధిలో మూడో విడతలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలోని 4 మండలాలలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్టు తెలిపారు. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు.

# విశ్వభారతిలో ఘనంగా స్కౌట్ గైడ్ విద్యార్థుల దీక్షా స్వీకారోత్సవం






జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి స అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారతి హైస్కూల్లో బుధవారం పాఠశాలలో చదువుతున్నటువంటి స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులకు దీక్ష స్వీకారోత్సవం జరిగింది. స్కూల్లో చదువుతున్నటువంటి6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా వైట్ డ్రెస్ కు బదులుగా అబ్బాయిలు స్కౌట్ డ్రెస్ లో అమ్మాయిలు గైడ్ డ్రెస్ లో ప్రతి బుధవారం %�d% శనివారం స్కూలుకు వస్తారు.దీనివల్ల విద్యార్థులలో సేవాభావం, క్రమశిక్షణ %�d% జాతీయత అలవర్చుకుంటాయని విద్యార్థులందరూ వారంలో ఈ రెండు రోజులు స్కౌట్ %�d% గైడ్స్ యూనిఫాంలో వస్తారు విద్యార్థులందరూ ఈ రెండు రోజులు స్కూలు విద్యార్థులు లాగా కాకుండా ఒక సైనికులు లాగా ఒక పోలీస్ ఆఫీసర్ లాగా ఉంటారని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పాఠశాల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ తెలిపారు.యూనిఫామ్ వేసుకోవడంతో పాటుగా పిల్లలకు స్కౌట్స్ అండ్ గైడ్ యొక్క సూత్రాలు %�d% నియమాలు క్లియర్గా చెప్తూ వారికి ట్రైనింగ్ ఇస్తూ ప్రథమ అధ్యాయమైనటువంటి ప్రవేశ కోర్సును పూర్తి చేపించి ఈరోజు పాఠశాలలోని 32 స్కౌట్స్ కు మరియు 32 గైడ్స్ కు ప్రవేశ యొక్క బ్యాడ్జెస్, స్కార్ఫ్, %ఓ% ఓగల్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా స్కౌట్ అండ్ గైడ్ సెక్రటరీ శ్రీమతి శ్రీ సూర్యదేవర జ్యోతి మరియు పెద్దపల్లి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ జొన్నల రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ 64 మంది విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొనడం గర్వకారణం ఈ కార్యక్రమం పాఠశాల హెడ్మాస్టర్ బంధారపు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో జరగగా పాఠశాలలోని స్కౌట్ మాస్టర్స్ భాస్కర్ మధుకర్ అలాగే గైడ్ క్యాప్టెన్ నితీష, సునీత %ఓ% లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.









## కుష్టు వ్యాధి నియంత్రణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- మంగపేట,దమ్మపేట,పట్వారి గూడెం, వినాయకపురం పిహెచ్సిలను తనికి చేసిన డీఎం.హెచ్.ఓ డా తుకారాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్ 17/అక్షరం న్యూస్:కుష్టు వ్యాధి నియంత్రణకు నేటి నుంచి నిర్వహించనున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాలు జారీ చేశారు. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని మంగపేట దమ్మపేట,పట్వారి గూడెం, వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది . తనికిల్లో భాగంగా పట్వారీ గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది,ఏ.ఎన్.ఎం లు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సన్మానించారు. తనికిల్లో భాగంగా పి.హెచ్.సి.లలోనీ రికార్డులను పరిశీలించడం జరిగినది ఎల్సిడిసి కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగ నేటి నుండి జరుగుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, పై. హెచ్.సి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ,ఆరోగ్య కేంద్రాలలో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలను మరియు మందుల నిల్వ మరియు నిర్వహణ గురించి పరిశీలించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డిపీ.ఎంఓ మోహన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన రిటైర్డ్ ఐజి



రామగిరి(పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీ రావును రిటైర్డ్ ఐజి సుంకరి బాలకిషన్-శ్యామల ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో నివాసం ఉండే అతను, తన సొంత గ్రామం రత్నాపూర్ వచ్చిన సందర్భంగా సర్పంచ్ ను శాలువా పూలమాలతో సత్కరించారు. గ్రామాభివృద్ధికి పూర్తిస్థాయిలో తన సహకారం అందిస్తానని అన్నారు. గ్రామాభివృద్ధికి, ప్రజలకు అండగ ఎప్పుడు ఉండాలని ఆయన సూచించారు.

## నిమ్మనపల్లి సర్పంచ్‌గా వేల్పుల రమేష్




పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామ సర్పంచిగా వేల్పుల రమేష్ ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ నాయకుడిగా పెద్దపల్లి మండలానికి చిరస్మరణీడిగా గుర్తింపు ఉన్న రమేష్ ఊహించని విధంగా నిమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గ ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి శైలిలో అంతర్గతంగా ప్రచారం నిర్వహించుకుంటూ వెళ్లిన రమేష్ ఎవరికి అంతుచక్కని విధంగా సర్పంచిగా ఎన్నికగావడం గమనార్హం ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు ప్రజలు అందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు
- ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల ఎంపీపీ ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి, డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి




ఉదయం 9 గంటల వరకు 22.50%, 11 గంటలకు 57.21%, 1 గంట వరకు 82.34% పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66% పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39%, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం, ఎలిగేడు మండలంలో 83.73%, ఓదెల మండలంలో 84.70% పోలింగ్ నమోదైందని, మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని



తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు, 636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 % మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా ఓదెల మండలం కొలనూరు జడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారులి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీపీ గజ్జి కృష్ణ, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దేవునిపల్లి సర్పంచ్ గా బొక్కల సురేఖ సంతోష్

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్!




పెద్దపల్లి మండలంలోని 30 గ్రామ పంచాయతీలకు గాను మూడో విడత ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో దేవునిపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కత్తెర గుర్తుకు పై పోటీ చేసిన లిబొక్కల రేఖ -సంతోష్ లి గెలుపొందారు. సమీప టిఆర్ఎస్అభ్యర్థి పై బొక్కల సురేఖ సంతోష్ విజయం సాధించారు. వారి విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు

## మద్నూర్ సర్పంచ్ గా ఉష సంతోష్ మేస్త్రి గెలుపు



మద్నూర్ / డిసెంబర్ 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉష సంతోష్ మేస్త్రి గెలుపొందటం జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెల్పించిన గ్రామ ప్రజలకు ఉష సంతోష్ మేస్త్రి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామ పంచాయతీ ద్వారా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు అందిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యం తో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## తాత్కాలిక అండర్ బ్రిడ్జిని కొనసాగించండి

- శివారపు శ్రీధర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు.



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 17/అక్షరం న్యూస్ :- కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్, తెలంగాణ అమరవీరుల సెంటర్ ఇరువైపులా పట్టణాన్ని కలుపుతూ తాత్కాలిక అండర్ బ్రిడ్జి ఉండేది తెలంగాణ అమరవీరుల సెంటర్లో ఉన్న మోరి పునర్నిర్మాణం కారణంగా తాత్కాలిక అండర్ బ్రిడ్జిలో మట్టి పోసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి నూతన అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలై కొత్త అండర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేవరకు అయినా పాత అండర్ బ్రిడ్జిని వినికిలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు చర్యలు తీసుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగనీయకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## చీకురాయి గ్రామ సర్పంచ్‌గా ఓదెల శ్రీనివాస్

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ



పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామ సర్పంచ్ గా ఓదెల శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి దిగిన ఓదెల శ్రీనివాస్ ప్రజల మన్ననలతో అనూహ్య విజయం సాధించారు. ఆయన విజయం పట్ల గ్రామ పరముఖులు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు

# ప్లే కార్డ్స్ ప్రదర్శన



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 17/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం జ్యోతిరావు పూలే సెంటర్లో అఖిలపక్ష రాజకీయ పార్టీ లు మరియు ఏఐసీటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో భాగంగా ప్లే కార్డ్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న. సిపిఎం పార్టీ మండల నాయకులు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బల యాకుబ్ రెడ్డి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల కటయ్య లు మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో ఇప్పుడు జరిగిన 66 ఫీట్లు రోడ్ల విస్తరణ జరిగిన దానిలోనే రోడ్డుకు ఇరువైపులా అండర్ డ్రైనేజ్ పైపుల ద్వారా ఏర్పాటు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. దీని మూలంగా రోడ్డుకు ఇరువైపులా ఎటువంటి ఇండ్లు పోకుండా ఉంటాయని అంతేకాకుండా దుర్గంధం. దోమలు. ఈగలు లాంటివి రాకుండా ఉంటుందని వారు అన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని వారు కోరారు. అదేవిధంగా కె సముద్రం మండల కేంద్రానికి చుట్టూ రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఈ విధంగా చేయడం మూలంగా భారీ వాహనాలు వాటి ద్వారా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడానికి సులువుగా ఉంటుందని ఆ విధంగా ప్రభుత్వం అట్టి రోడ్లను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పరిశీలించాలని వారు అన్నారు. లేనియెడల దశల వారి పోరాటాన్ని చేపడతామని వారు తెలియజేశారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐసీటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి, రమణ బోయిన సురేష్, గుగులోతు రాజు,నేరడ వీరస్వామి,గూబ సమ్మయ్య, ఎండి పాషా,జె లక్ష్మయ్య,వీర్ల గోపాల్,బానోత్ శంకర్, రాయబారపు సురేందర్,ఎండి హబీబ్,బీమా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్మశాస్త్ర దేవాలయానికి మైకు సెట్‌కు బహుకరణ

- భారీ విరాళం ఇచ్చిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 17/అక్షరం న్యూస్:- శ్రీధర్మశాస్త్ర దేవాలయం కేసముద్రం వారికి నూతన మైక్ సెట్ కొరకు 40118 రూపాయలు విరాళం అందజేసిన కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి పద్మావతి దంపతుల కుమార్తె అమెరికాలో ఉంటున్న వంగల గీత అజయ్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ఓలం చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి ఉపాధ్యక్షులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్ లకు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఆర్టిఏ మెంబర్ రావుల మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదిరాల వసంతరావు,సీనియర్ గురుస్వాములు వేముల వెంకటేశ్వర రెడ్డి,కీర్తి సుధాకర్ వివిధగ్రామాల గురుస్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

- భక్తి పరవశంతో మారుమ్రోగిన నగర సంకీర్తన.




మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 17/అక్షరం న్యూస్ :-బుధవారం కేసముద్రం లో శ్రీ మహా గణపతి కుటీరం స్వాములు 41 రోజులు అయ్యప్ప దీక్ష పూర్తిచేసుకుని స్థానిక శివ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురు స్వామి గాంతి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ఆలాధరించిన స్వాముల యొక్క కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో విశిష్ట పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వాములకు ఇరుముడి ధారణ చేసినారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం మాసాడీ శ్రీనివాస్ వినోద దంపతులు అన్నదానం చేసినారు తదుపరి స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి వారికి మొక్కులు చెల్లించి గ్రామదేవత బొడ్రాయికి మొక్కులు చెల్లించి గ్రామ పురవీధుల మీదుగా శరణు ఘోష నామస్మరణతో నగర సంకీర్తన చేసి శబరిమలై బయలుదేరినారు ఇరుముడి ధారణ స్వాములు గురుస్వాములు కాసాని ఐలయ్య,పలుసా రవీందర్ గౌడ్,గాంధీ,జ్యోతిందర్ రెడ్డి, కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, గొల్లపల్లి రమేష్,బానోతులచ్చు, బెజ్జం సురేష్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సరికొండ ప్రశాంత్ రెడ్డి,బట్టి వరుణ్,పోలేపల్లి మైపాల్ రెడ్డి, మాసాడి నవీన్, కాసాని సంజయ్,కుర్ర భరత్, ఇరుముడి ధరించి శబరి యాత్రకు బయలుదేరారు.

## పెద్ద బొంకూర్ సర్పంచ్‌గా కల్వల తిరుపతి

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్



పెద్దపల్లి మండలం పెద్ద బొంకూర్ గ్రామ సర్పంచుగా కల్వల తిరుపతి ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బర్లోకి దిగిన కలవల తిరుపతి త్రిముఖ పోటీని ఎదుర్కొన్నారు. కల్వరి తిరుపతి విజయం పట్ల గ్రామ ప్రజలు ప్రముఖులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా రోజారాణి విజయ్

- 1124 ఓట్ల భారీ మెజారిటీతో రికార్డు.



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 17 అక్షరం న్యూస్

3వ విడతలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ గా మేకల రోజారాణి విజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. తన సమీప ప్రత్యర్థి పిడుగు లయ అంజయ్య పై 1124 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయ సాధించారు. మొత్తం 1789 ఓట్లకు గాను 1483 ఓట్లు పోలయ్యాయి. ఇందులో లయకు 117 ఓట్లు రాగా రోజారాణి 1341 ఓట్లు సాధించారు. ప్రత్యర్థిపై 1124 ఓట్ల అతి భారీ మెజారిటీ సాధించి మండలంలో రికార్డు సృష్టించారు. 3 విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇదే భారీ మెజారిటిగా రికార్డు అని గెలుపొందిన సర్పంచ్ మద్దతు దారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దతు దారులు, గ్రామస్తులు అభినందించారు. కాగా భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు

## మెనూర్ సర్పంచ్ గా అశోక్ పటేల్ విజయం

మద్నూర్ /డిసెంబర్ 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )



మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పర్చిన అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ భారీ మెజారిటీతో గెలుపొందటం జరిగింది. అశోక్ పటేల్ మాట్లాడుతూ నా విజయం గ్రామ అభివృద్ధికి నిదర్శంగా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామ అభివృద్ధి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి కి ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలో కల్వచర్ల గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన రేండ్ల శారద కుమారస్వామి ని బుధవారం సర్పంచ్ నివాసంలో 1995- 96బ్యాచ్ 10 వ తరగతి కల్వచర్ల జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన
# అభ్యర్థులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలీ

- కాంపెల్లి కనకేష్ పటేల్ ను కలిసిన సత్యనారాయణపురం పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్ 17/అక్షరం న్యూస్: పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ పేర్కొన్నారు. పాల్వంచ మండలంలో రెండవ విడత జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డల ఆరోగ్యానికి అండగా అమ్మ ఒడి 102 సేవలు

- జనగామ జిల్లా వ్యాప్తంగా 102 నిరంతర సేవలు..
- పరీక్షల అనంతరం సురక్షితంగా ఇంటి వద్దకు - కాన్పు అనంతరం తల్లిని బిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడం..



జఫర్ గడ్,డిసెంబర్17, అక్షరం న్యూస్ : తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 102 అమ్మబడి సేవలు జనగామ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. గర్భం దాల్చిన తొలి నెల నుంచే ప్రసవం పూర్తయ్యే వరకు ప్రతి దశలో మహిళలకు వైద్య సేవలు అందించడంలో 102 అమ్మఒడి వాహనాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి అని సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సునీత, శ్రవ్య ఒక ప్రకటనలో తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి ఏ ఒక్క గర్భిణీ కూడా ఇబ్బంది పడకుండా వైద్య సేవలను అందిస్తున్నాయి.. ప్రతి నెల అనుసంధానంగా నేటల్ చెక్ అప్ లు చేయించుకోవడానికి మాత శిశు ఆరోగ్య కేంద్రాలు,జిల్లా హాస్పిటల్, పిఎస్సీలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లకు, గర్భిణీలకు చేర్చే బాధ్యతను అమ్మఒడి వాహనాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. వైద్య పరీక్షలు సకాలంలో జరగడం వల్ల రక్తహీనత రక్తపోటు శిశువు కదలికలు వంటి కీలక అంశాలను ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందేలా చేస్తోంది.ప్రతి గర్భిణీ 102 అమ్మఒడి సేవలను వినియోగించుకోవడం వలన సురక్షితమైన గర్భధారణ సురక్షిత ప్రసవం ఆరోగ్యమైన శిశువు వంటి లక్ష్యాలు సాధ్యమవుతున్నాయి. అత్యవసరమైన సమయంలో ఈ వాహనాలు నిమిషాల్లో స్పందించడం వల్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. జనగామ జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి గర్భిణీ స్త్రీ 102 అమ్మఒడి సేవలను తప్పనిసరిగా వినియోగించుకొని సురక్షిత ప్రసవానికి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకోవాలి అని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు అత్యుత్తమ వైద్య సేవల్ని ప్రభుత్వం అందిస్తోంది. అందుకే ఎక్కువ ప్రసావాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని మేము నిరంతరం వాహన కల్పిస్తున్నాం . ప్రతి గర్భిణీ తీసుకొని ముందస్తు ఫాలో అప్ చేసి 102 సేవలు అందేలా కృషి చేస్తున్నాం. దీంతో మాత శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గింది అని తెలిపారు.


## భోజన్నపేట గ్రామ సర్పంచ్ గా బండారి త్రివేణి



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామ సర్పంచ్ బండారు త్రివేణి ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి దిగిన బండారి త్రివేణి బలమైన పోటీని ఎదుర్కొని స్థానిక సర్పంచి ఎన్నికలలో గెలుపొందడం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## నిట్టూరు సర్పంచ్ గా ఆకుల సువర్ణ శ్రీనివాస్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ సర్పంచ్ గా భారత రాష్ట్ర సమితి బలపరిచిన ఆకుల సువర్ణ శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై ఆమె అనూహ్య విజయం సాధించి సంచలనం సృష్టించారు. ఆయన విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## సామాజిక భావోద్వేక శ్రేయస్సు పై సదస్సు

- సైకాలజిస్ట్ కౌన్సిలర్ లావణ్య భారద్వాజ్



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్:మండలంలోని మల్యాల మాడల్ స్కూల్లో బుధవారం విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనతో పాటు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఉద్దేశ్యంతో కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్, సోషల్%-%ఎమోషనల్ వెల్‌బీయింగ్ అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సైకాలజిస్ట్ లావణ్య భరద్వాజ్ నిర్వహించారు ఆమె విద్యార్థులతో కెరీర్ ఎంపికలు, ఆసక్తులు గుర్తించడం, చదువులో ఒత్తిడిని అధిగమించడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, భావోద్వేగ నియంత్రణ, సానుకూల ఆలోచనల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఈ సెషన్ ఎంతో ఉపయోగకరంగా నిలిచింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత్వం మరియు సామాజిక%-%భావోద్వేగ శ్రేయస్సు ఎంతో కీలకమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల నుండి మంచి స్పందనను పొందింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించేందుకు పాఠశాల కట్టుబడి ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు .


## రాగినేడు గ్రామ సర్పంచ్ గా సోమ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం రాగినీడు గ్రామ సర్పంచ్ గా సోమ కుమార్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి దిగిన సోమకుమార్ సమీప అభ్యర్థి తోడేటి తిరుపతి పై ఆయన విజయం సాధించారు. అందరికీ చేదోడువాదాడుగా ఉండే సోము కుమార్ సోమ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినప్పటికీ ఆయనకు ప్రజలంతా అండగా నిలిచి విజయం చేకూర్చారు. సోమ కుమార్ కు గ్రామ ప్రముఖులతో పాటు ప్రజలు అభినందనలు తెలియజేశారు. పత్రిక విలేఖరిగా ఉన్న సోముకుమర్ అనూహ్యంగా సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల మీడియా మిత్రులు కూడా శు భాకాంక్షలు తెలియజేశారు.

## రాఘవపూర్ గ్రామ సర్పంచ్ గా తాడిశెట్టి చామంతి శ్రీకాంత్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ సర్పంచ్ గా భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి తాడిశెట్టి చామంతి శ్రీకాంత్ ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పై భారీ మెజార్టీతో గెలుపొందారు. వారికి గ్రామం ప్రముఖులు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## గుర్రంపల్లి గ్రామ సర్పంచ్గా తొగరి సంపత్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

ెప ద్ ద ప్ ల్లి మండలంలో గ్రామ పంచాయతీలకు గాను మూడో విడత ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో గుర్రంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తొగరి సంపత్ విజయం సాధించారు. హోరాహో హోరిగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీప బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మామిడి ఆయన ఘనవిజయం సాధించారు .

## ఒక్క ఓటుతో గెలుపు

- **రంగాపూర్ సర్పంచిగా గంట రమేష్**



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 27 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలంలో బుధవారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ఉత్కంఠ చోటు చేసుకుంది. మండలంలోని రంగాపూర్ గ్రామంలో హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఒక్కోటితో విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇక్కడ ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు తలపడగా నరేందర్ పై గంట రమేష్ ఒక ఓటుతో గెలుపొందారు. మొదట రెండు ఓట తేడా ఉండగా మరోసారి లెక్కింపు చేపట్టారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ఒక్క ఓటుతో గంట రమేష్ విజయాన్ని సొంతం చేసుకున్నారు.

## కాపులపల్లి సర్పంచి గా మ్యాడగొని మల్లేష్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామ సర్పంచిగా మ్యాడగొని మల్లేష్ విజయం సాధించారు. ఇక్కడ ఐదుగురు సర్పంచ్ అభ్యర్థిగా బర్లో దిగగా మల్లేష్ ను విజయం వరించింది. ఆయన విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## రాంపల్లి సర్పంచ్ కనపర్తి సంపత్ రావు ఏకగ్రీవం



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామ సర్పంచ్ గా కనపర్తి సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు పోటీగా ఒకరు నామినేషన్ వేయగా ఆయన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే విజయ రమణారావు అండతో గ్రామ సంపూర్ణ అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేస్తానని సంపత్ రావు తెలిపారు.

## తురకల మద్దికుంట గ్రామ సర్పంచ్ గా గోగు రాజయ్య



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామ సర్పంచిగా గోగు రాజయ్య గణ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన గోగు రాజయ్య చతుర్ముఖ పోటీని ఎదుర్కొన్నారు. గతంలో సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయిన సానుభూతితో పాటు ఎమ్మెల్యే విజయ రామారావు అండతో విజయం సాధించారు. ఆయన గెలుపు పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు శ్రేయోభిలాషులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## ముత్తారం గ్రామ సర్పంచ్ గా నల్లగొండ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నల్లగొండ కుమార్ ఘన విజయం సాధించారు. గతంలో ఎంపిటిసి గా పనిచేసిన నల్లగొండ కుమార్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. గతంలో ఓడిపోయిన సానుభూతితో పాటు స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కుమార్ విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు సర్వత్ర అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## మెనూర్ సర్పంచ్ గా అశోక్ పటేల్ విజయం



మద్నూర్ /డిసెంబర్ 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పర్చిన అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ భారీ మెజారిటీతో గెలుపొందటం జరిగింది. అశోక్ పటేల్ మాట్లాడుతూ నా విజయం గ్రామ అభివృద్ధికి నిదర్శంగా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామ అభివృద్ధి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహాకారం తో కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సబితం గ్రామ సర్పంచిగా నూనేటి సరోజన రమేష్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం మీద

పెద్దపల్లి మండలం సబితం గ్రామ సర్పంచిగా నూనిటి సరోజన రమేష్ ఘనవిజయం సాధించారు. బుధవారం జరిగిన ఎన్నికల్లో సమీప అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సరోజన రమేష్ విజయ విజయం సాధించారు. వీరి విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దకల్లుల సర్పంచ్ గే నర్ల కనకమ్మ పోల్ రాజ్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామ సర్పంచ్ గా నర్ల కనకమ్మ పోల్ జ్ ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం గమనార్హం. మొదట నుండి సర్పంచ్ ఎన్నికలపై అవగాహన ఉన్న కనకమ్మ పోల్ రాజ్ ఎన్నికల బల నుంచి విజయ దుంబి మోగించారు. వారు ఎన్నికల అందరూ అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తపల్లి సర్పంచ్ గా పెరిక రెబిక సంతోష్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా పెరిక సంతోష్ విజయం సాధించారు. అందరితో కలివిడిగా ఉండే సంతోష్ విజయం పట్ల గ్రామంలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. వారు ఎన్నిక పట్ల అందరూ అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## హనుమంతునిపేట గ్రామ సర్పంచిగా మెడగొని శ్రీనివాస్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం హనుమంతుడు పేట గ్రామ సర్పంచ్ గా మెడగొని శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన శ్రీనివాస్ చతుర్ముఖ పోటీని ఎదుర్కొని విజయం సాధించారు. ఆయన గెలుపు పట్ల గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## కాసులపల్లి సర్పంచిగా గద్దల రాజశేఖర్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామ సర్పంచ్ గా గద్దల రాజశేఖర్ ఘన విజయం సాధించారు. సేవే పరమావధిగా ఉన్న రాజశేఖర్ ఈసారి సర్పంచి స్థానం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఎన్నికల బరిలో నిలిచాడు. అన్ని అనుభవించడంతో సునయాస విజయం సాధించారు. రాజశేఖర్ విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు సర్వత్ర అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 17/అక్షరం న్యూస్:-

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఇజ్జగిరి విజేందర్ కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాచాపూర్ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి తన వంతు సహాయంగా రూపాయలు 5000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళి ఓట్ల లెక్కింపును పరిశీలించిన డీసీపీ రామ్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 అక్షరం న్యూస్!

పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్ తో కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక ఠాణాకు అనుసంధానం చేశారు. ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తున్న డీసీపీ రాంరెడ్డి ఠాణా నుంచే పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. మండలంలోని సమస్యాత్మక కేంద్రాల్లో ముందస్తుగా భద్రతా బలగాలను మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలను తీయవద్దని పేర్కొన్నారు.

## అప్పన్నపేట గ్రామ సర్పంచ్ గా ఆరే సంతోష్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం, అప్పన్నపేట్‌గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరె సంతోష్ గెలుపొందారు. ఇక ఇక్కడ బహుముఖ పోటీ జరగగా అందరివాడుగా ఉన్న సంతోష్ కుమార్ విజయం సాధించారు. గతంలో ఓడిపోయిన సానుభూతితో పాటు ఎమ్మెల్యే విజయ రమణారావు అండ ఉండడంతో గెలుపు సులువుగా మారింది. సంతోష్ కుమార్ గెలుపు పట్ల గ్రామ ప్రముఖులు శ్రేయోభిలాషులు ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అందుగులపల్లి గ్రామ సర్పంచ్ గా గుర్రం అంజయ్య



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామం సర్పంచ్ గా గుర్రం అంజయ్య విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో దగిన అంజయ్య ఘనవిజయం సాధించారు. ఆయన విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## మారేడుగొండ గ్రామ సర్పంచ్ గా గుర్రం దేవేంద్ర నాగరాజ్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామ సర్పంచ్గా గుర్రం దేవేంద్ర నాగరాజ్ ఘన విజయం సాధించారు. స్థానికంగా అందరితో కలివిడిగా ఉండే దేవేంద్ర నాగరాజ్ విజయం పట్ల గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దేవేంద్ర నాగరాజ్ సర్పంచిగా గెలుపొందడం గ్రామ అభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తుంది అని పలువులు అభివృద్ధి చేస్తున్నారు.

## ఫలితం గ్రామ సర్పంచిగా వెలిచాల రాజయ్య



పెద్దపులి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే విజయ రమణారావు అనుచరుడు, వెలిశాల రాజయ్య ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వెలిశాల సంబరాలు చేసుకుంటున్నారు. మొదట ఈ గ్రామంలో పోటీ ఎక్కువగా ఉన్నా కూడా ఎమ్మెల్యే విజయ రమణారావు రావు ప్రత్యేక చోరువ తీసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఇద్దరినీ బరిలో నుంచి తొలగించడంతో రాజయ్య ఎన్నికకు మార్గం సుగమం అయింది. రాజయ్య. ఎన్నిక పట్ల గ్రామంలో సర్వత్ర అభినందనాట్లు వ్యక్తం అవుతున్నాయి.

## బొంపెల్లి గ్రామ సర్పంచిగా దాడి మౌనిక సంతోష్




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ సర్పంచ్గా దాడి మౌనిక సంతోష్ ఘన విజయం సాధించారు. బొంపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మేరెపల్లి గ్రామానికి చెందిన దాడి మౌనిక సంతోష్ పలమార్లు గ్రామపంచాయతీ కోసం పోరాటం చేశారు. అలాగే ఇక్కడి నుండి పోటీ చేసిన చిన్న గ్రామం కావడంతో ఓటమిపాలయ్యారు. ఈసారి కులం కట్టుతో పాటు గ్రామం కట్టడి కావడంతో డాడీ మౌనిక సంతోష్ విజయం సునయాసంగా మారింది. మౌనిక సంతోష్ విజయం పట్ల గ్రామ ప్రముఖులు ప్రజలు సర్వత్ర అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్రసైన్యం విజయాల పరంపర...

- తిరుగులేని శక్తిగా సిపిఐ...
- పెద్దఎత్తున సర్పంచ్లతో పాటు వార్డులు కైవసం..,
- విజయతీరాలు చేర్చిన కూనంనేని రాజకీయ చతురత..
- ఫలించిన సాబీర్ పాషా పాచిక..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ – : కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదనేది మరోసారి రుజువైంది. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల విజయాల పరంపర కొనసాగింది. దీంతో అగ్రభాగాన గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన మూడో విడతలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో లక్ష్మీ దేవివల్లి మండలం, సుజాతనగర్ మండలాల్లో ఎన్నికలు జరిగాయి. లక్ష్మీ దేవివల్లి మండలంలో 12 స్థానాల్లో విజయం సాధించారు. ఇందులో 11 స్థానాల్లో భారీ మెజార్టీ దగ్గించుకోగా అ మండలంలోని అనిశెట్టిపల్లి సర్పంచ్ స్థానం ముందుగానే ఇనానిమస్ అయ్యింది. అదే విధంగా సుజాతనగర్ మండలంలో మొత్తం 3 స్థానాలు కైవసం కాగా, ముందుగానే 2 ఇంక్లైన్ స్థానం ఏకగ్రీవం అయ్యింది. అదేవిధంగా ఆళ్లపల్లి మండలంలో సర్పంచ్ స్థానం కూడా సిపిఐ ఖాతాలో చేరింది. దీంతో మూడో విడత ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు 16 మంది స్థానాలను కైవసం చేసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చోటుచేసుకున్న అనేక వ్యూహాత్మక పరిణామాలతో సిపిఐ తన అభ్యర్థులను భరిలోకి దింపింది. దీంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు రాజకీయ చతురత అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చింది.





































అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ప్రచారాల్లో పాల్గొన్ని ఆయా ప్రాంతాల్లో ప్రత్యర్థులతో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి విజయ తీరాలు చేర్చారు. మరో ప్రక్క సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రతి ప్రాంతాన్ని చుట్టిముట్టి తనదైన శైలిలో రాజకీయ పరిస్థితులను లెక్కలు కడుతూ పారించిన పాచిక గెలుపు తీరాలకు చేర్చింది. ఓ ప్రక్క కూనంనేని, మరో ప్రక్క సాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం రాష్ట్ర, జిల్లా, ఆయా మండలాల నాయకత్వాలను కలుపుకుని అహర్నిశలు శ్రమించారు. దీంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ తిరుగులేని శక్తిగా మరోసారి అవతరించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609